



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు 11


## పోమాల్‌పల్లిలో వృధాగా పోతున్న

# మిషన్ భగీరథ నీరు




పోమాల్‌పల్లిలో మిషన్ భగీరథ పైపులైను పగిలి రోడ్డు మీద వృధాగా పోతున్న తాగునీరు

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కేశంపేట మండలం పోమాల్‌పల్లిలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైను పగిలి తాగునీరు వృధాగా పోతోంది. గ్రామ ప్రధాన కూడలిలో పైపులైను పగిలి నీరంతా వృధా అవుతున్న సంభంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు ఇదే విధంగా పైపులైన్ డ్యామేజ్ జరిగిందని, మరమ్మత్తుల విషయంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజల తాగునీటి ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ

# సజావుగా కొనసాగాలి

- పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా ఉంచాలి
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)ః** ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు, పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు. ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్‌లో 1.52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. మిగతా 3లో




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

# తవ్వేయ్.. అమ్మేయ్ ...



పెద్దేముల్ మండల రాంసింగ్‌తండా వద్ద అసైండ్ భూమిల్లో తవ్విన ఎర్ర మట్టి

- కర్ణాటక సరిహద్దు అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు
- రెవిన్యూ మైన్స్ అధికారుల అండదండలతో మట్టి తరలింపు
- లీజు రాయల్టీ లేకుండానే దర్జాగా మట్టి తరలింపు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు

3 లో

## తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ తయారీలో...

# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) :
తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్-2047అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే నిర్వహిస్తున్నట్లు.. ఈ సర్వేలో ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు. ఈనెల 10వ తేదిన ప్రారంభమైన ఈ సర్వే 25 వరకు ఉంటుందని, ఈ సర్వే లింకును, క్యూర్ కోడ్‌ను కార్యాలయాల్లో ప్రదర్శించాలని, అలాగే విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు.






## ప్రజలకు ఇచ్చిన హామీలను

# అమలు చేస్తున్నాం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా మిగతా 2లో

## యూకే పార్లమెంటును సందర్శించిన

# తెలంగాణ శాసన బృందం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్ ను తెలంగాణ శాసన బృందం సందర్శించారు. మిగతా 3లో

# చిరువ్యాపారుల సమస్యలను పరిష్కరించాలి

## –ఎమ్మెల్యేను కలిసిన చిరువ్యాపారులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నామని, తమకు న్యాయం చేయాలని బుధవారం చిరువ్యాపారులంతా ఆందోళన చేపట్టారు. రైతు బజారు, దేవాలయం ప్రాంగణంలో వ్యాపారాలు చేసుకుంటున్న తమకు పొట్ట గడవడం లేదని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వ్యాపారులంతా ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి సమస్యను విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ చిరువ్యాపారులంతా ఒకే చోట వ్యాపారం చేసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట చేవెళ్ల సొసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, బ్యాగరి నర్సింలు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మృతులు, క్షతగాత్రుడి కుటుంబాలకు ఆర్థిక సహాయం

కద్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కద్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన 5మంది మృతులు, ఒక్క క్షతగాత్రుడి కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకులు జెనిగెల మహేష్‌యాదవ్ ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రి, ఈర్లపల్లి బుడ్డమ్మ ఈర్లపల్లి రాజు, పున్నమ్మ, దేరంగుల నర్సింహ్మలు అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతి చెందారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు ఆయా మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయలచొప్పున ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా యాదయ్య అనే వ్యక్తి బైక్‌పై నుండి కిందపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ మేరకు క్షతగాత్రుడిని జెనిగెల మహేష్‌యాదవ్ పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక షహాయం అందజేశారు. మొత్తంగా 5మంది మృతుల కుటుంబాలకు, ఒక్క క్షతగాత్రుడి కుటుంబానికి కలిపి 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీను నాయక్,



చంటి, బిక్షపతి, నవీన్, సాదిక్, రాజేష్ , లక్ష్మణ్, మధు, మహేష్ , రాకేష్, వినోద్, రమేష్ , శ్రీకాంత్, శ్రీధర్, వంశీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ వైయస్సార్ పార్క్ వద్ద డ్రైనేజీ లీకేజీతో ప్రజలు ఇబ్బందులు

## "24, 25వ డివిజన్ ప్రజలు వాసనతో, వాహనదారులు స్లిప్‌లతో తీవ్ర ఇబ్బందులు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని వైయస్సార్ పార్క్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీ కారణంగా మురుగు నీరు రోడ్డుపై పారుతుండటంతో 24, 25వ డివిజన్‌లకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా చిన్న పైప్ లైన్ సామర్థ్యం సరిపోక మురుగు నీరు పొంగిపొర్లుతున్నది. దీంతో కంపు వాసనతో పాటు రోడ్డుపై చెత్త నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

వైస్సార్ పార్క్ అంబేద్కర్ విగ్రహం పక్కన కూడలి వద్ద మురుగు నీరు నిరంతరంగా పారటం వల్ల రోడ్డుపై నాచు ఏర్పడి వాహనాలు స్లిప్ అయి పడిపోతున్నారాని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు డ్రైనేజీ పైప్‌లను పెద్దవిగా మార్చాల్సిన అవసరం ఉందని మున్సిపల్ డీ ఈ వెంకన్న దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డ్రైనేజీ పైప్‌లైన్ మార్చడానికి దాదాపు రూ.25 నుండి రూ.30 లక్షల వరకు నిధులు అవసరమని తెలిపారు. ఈ విషయమై మహేశ్వరం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి, కొత్త పెద్ద పైప్‌లైన్ వేయించేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డితో పాటు కే. వంశీ, నరేందర్, చంద్రం, హనుమాన్ ప్రసాద్, మల్లేష్, అమరేందర్, జగన్, బాబ్జి, శామ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లి రైతులతో సమావేశం

## ★భూనష్ట పరిహారం కింద ఎకరాకు 55 లక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కందుకూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామ రైతులతో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో రైతులు పాల్గొన్నారు. తిమ్మాయిపల్లి సర్వేనంబర్ 9లోని 402 ఎకరాల ప్రభుత్వ భూమిలోని 360 ఎకరాల భూమిని టీజీఐఐసీకి సేకరించడానికై ఎకరాకు 55 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనితో రైతులు ఎకరాకు 80 లక్షలు 121 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్‌ను ప్రభుత్వ తీసుకెళ్తామని ఆర్డీవో రైతులకు వివరించారు. కార్యక్రమంలో తాహసీల్దార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఇంజనీర్లు,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను

# అమలు చేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి...** అమలు చేస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం చంద్రాయన్‌గూడలో మహిళా డ్వాక్రా భవనం (12లక్షలు), మేకగూడ నుంచి జెపి దర్గా రోడ్ వరకు 70 లక్షలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. రంగాపూర్‌లో 15 లక్షలతో నిర్మాణం చేయనున్న అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జిల్లెల్ల బాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, సి నర్సింలు, ధారలింగం, అన్వర్‌భాష, గుండుబాయి సుధాకర్‌రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అనసూజమ్మ, విష్ణుష్‌రెడ్డి, పర్వతాలు, బి రాజు, రంగాపూర్ ఏనుగొండ రమేష్ గౌడ్, జటావత్ రాజు నాయక్, మూడవత్ గబ్రుచౌహన్, పాత్లావత్ శ్రీను నాయక్, రవీందర్‌గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, గడ్డం జంగయ్య, శేఖర్ గౌడ్, తోట మహేందర్, జింకల జంగయ్య, కేశవులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించిన ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:15): బుధవారం నాడు మండల పరిధిలోని తుమ్మల పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ను తనకి చేసిన ట్టు ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి నట్టు ఆయన తెలిపారు. అలాగే గ్రామములో ఉపాధి హామీ పథకం లో కూలీలకు సంబంధించి ఆధార్ కార్డు అప్డేట్ లో బాగంగా ఈ కే వై సీ చేస్తున్న పని తీరును పనితీరును పరిశీలించాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఈ సి. లక్ష్మారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాజన్య, అంగన్వాడీ టీచర్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో మంచి భవిష్యత్ ఏర్పాటు చేసుకోవాలి

- విద్యార్థులు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలి
- గన్ గల్ మోడల్ స్కూల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై సీఐ నందిశ్వర్ అవగాహన



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15): డ్రగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గన్ గల్ మోడల్ స్కూల్ లో బుధవారం సీఐ నందిశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులతో సీఐ మాట్లాడుతూ... గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి భవిష్యత్ సాధించే దిశగా విద్యార్థుల పయనం సాగాలన్నారు. తల్లిదండ్రుల, గురువుల మాటలు వింటూ క్రమశిక్షణతో మెలగాలని, చెడు మార్గాల వైపు దృష్టి మల్లకుండా మంచి స్నేహం, క్రీడలు, మంచి పుస్తక పఠనం అలవర్చుకోవాలని తెలిపారు. నేటి సమాజంలో ఎంతో మంది విద్యార్థి దశ నుంచే మత్తుకు అలవాటు పడుతున్నారని, బానిసలుగా మారి తల్లితండ్రులను శోక సంద్రంలో నెట్టేసి, తమ భవిష్యత్ ను అందకారంలో గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అందరు యాంటీ డ్రగ్స్ పై అవగాహన పెంచుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు.

# తవ్వేయ్.. అమ్మేయ్...

● కర్ణాటక సరిహద్దు అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు ● రెవిన్యూ మైన్స్ అధికారుల అండదండలతో మట్టి తరలింపు ● లీజు రాయల్టీ లేకుండానే దర్జాగా మట్టి తరలింపు ● ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)**: పేదల బతుకు దెరువుకు ప్రభుత్వం ఇచ్చిన అసైండ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. మండల సరిహద్దున కర్ణాటక రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రంకు చెందిన వ్యాపారులు వనరులను దోచుకుంటున్నారు. అమాయక గిరిజనులకు నయానో... భయానో ఇచ్చి అసైండ్ భూయులను స్వాదీనం చేసుకోని ఎర్ర మట్టి వ్యాపారం బహిరంగంగా కొనసాగిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుండి లీజు – రాయల్టీ లేకుండా ప్రతి ఏటా తవ్వకాలు జరిగిన రెవెన్యూ, మైన్స్ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. అక్రమ వ్యాపారస్థులు రాత్రి, పగలు అనకుండా గుట్టు చప్పుడు కాకుండా మట్టి వ్యాపారం జరుగుతున్న అధికారుల్లో మాత్రం చలనం కనబడటం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలసిన కనీసం కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

పెద్దేముల్ మండల కర్ణాటక సరిహద్దు గిరిజన గ్రామాలతో పాటు పలు గ్రామాలల్లో భూమి లేని నిరుపేదలకు సాగు చేసుకోని జీవనం సాగించడానికి గతంలో ప్రభుత్వం అసైండ్ భూములను పంపిణి చేసింది. అట్టి భూముల్లో సిమెంట్ ఫ్యాక్టరీలకు అవసరమయ్యే విలువైన మట్టి ఉండటంతో అక్రమ మట్టి వ్యాపారస్థులు వాటిపై కన్నేశారు. కొంత మంది ప్రభుత్వం నుండి లీజులు తీసుకోని మట్టి తరలించగ మరి కొంత మంది ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిదిలోని పాషాపూర్ రెవెన్యూ పరిదిలోని సర్వే నెంబర్ 41, 42, 43లో ప్రభుత్వ భూమి ఉంది. అప్పటి ప్రభుత్వం విడుతల వారిగ సుమారు 400 ఎకరాల పైగా భూమిని ప్రభుత్వం భూమి లేని రైతులకు పంట సాగుచేసుకోని బతుకడానికి పంపిణి చేసింది. ఆలాంటి భూములను కొంత మంది దళారులు ప్రభుత్వ అనుమతి లేకుండా ఎర్ర మట్టి, ఎర్ర రాయి తరలించడం వ్యాపారంగా మార్చుకున్నారు. అక్రమ మట్టి, అక్కమ రాయి తవ్వకాలపై పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు కూడ పిర్యాదులు వెళ్లాయి, అప్పట్లో జిల్లా కలెక్టర్‌లు సంబందిత అధికారులచే దాడులు నిర్వహించి, అక్రమ మట్టి జరుగకుండా చర్యలు తీసుకున్నారు. మళ్లీ ఏడాది నుండి పాషాపూర్ రెవెన్యూ గ్రామాలల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఎర్ర మట్టి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగ కోనసాగుతుంది. గత వారం రోజులగా కర్ణాటక సరిహద్దు సర్వే నెంబర్ 41, 42లో రెవెన్యూ అధికారుల అండదండలతో ఎర్ర మట్టి తవ్వకాలు బహిరంగంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని రెవెన్యూ, మైన్స్ అధికారులకు తెలసిన ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా రెవెన్యూ, మైన్స్ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు ఆరోపనలు వినబడుతున్నాయి.

**లక్షల్లో వ్యాపారం ...**

పోరుగు రాష్ట్ర వ్యాపారులు పాషాపూర్ – రాంసింగ్ తండాల మధ్యన ఉన్న ఎర్ర రాయి, ఎర్ర మట్టి తవ్వకాలను చేపడుతున్నారు. పెద్ద పెద్ద యంత్రాలను చేపట్టి మట్టితో పాటు ఎర్ర రాయిని తరలిస్తున్నారు. మరి కోంత మంది వ్యాపారస్థులు పాలకులు, అధికారుల అండదండలతో ఎర్ర మట్టి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరిగిన ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత నెల రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర రాయి తరలిస్తున్న ట్రాక్టర్‌లను సీజ్ చేసి కేసులు చేసిన, మల్లి మట్టి తవ్వకాలు మాత్రం జోరందుకున్నాయి. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందిచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మరి కోంత మంది వ్యాపారస్థులు ముందుగా రాజకీయ పలుకుబడి ఉన్న నాయకులను పరిచయాలు పెంచుకోంటున్నారు. వారితో కోంత మొత్తం కుదుర్చుకోని మట్టి వ్యాపారం చేస్తున్నట్లు తెలస్తుంది.

**లీజు లేదు... రాయల్టీ లేదు.**

ప్రభుత్వ భూమితో పాటు, పట్టా భూమిల్లో ఎర్ర మట్టి సుద్ద తవ్వకాలు జరుగాలన్న ప్రభుత్వం నుండి ముందు లీజు పోందాలి. ఆ తరువాత మైన్స్ కార్యాలయం నుండి రాయల్టీలు తీసుకోని మట్టితో పాటు సుద్ద వ్యాపారం చేయవలసి ఉంటుంది. కాని ఏది లేకుండా ప్రస్తుతం ఎర్ర మట్టి, ఎర్ర రాయి తవ్వకాలను కోనసాగుతుంది. దీంతో ప్రభుత్వం ఆదాయంకు పెద్ద ఎత్తున గండి పడుతుంది. ఈ విషయాన్ని మైన్స్, రెవెన్యూ అధికారులకు పిర్యాదులు చేస్తే రెవెన్యూ అధికారులు చుస్తారు... రెవెన్యూ అధికారులకు పిర్యాదులు చేస్తే మైన్స్ అధికారులు చుస్తారంటు కాలం గడుపుతున్నారు. దీంతో పెద్దేముల్ మండలంలో ఎర్ర మట్టి అక్రమ వ్యాపారం ఆగటం లేదు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి

**మొదటిపేజీ తరువాయి...** నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామ ని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి ,డీఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్ఓ సుదర్శన్, సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, డీసీఓ నాగార్జున, లీగల్ మెట్రోలజి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూకే పార్లమెంటును సందర్శించిన
# తెలంగాణ శాసన బృందం



**మొదటిపేజీ తరువాయి...** లండన్‌లోని ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మిన్ స్టర్‌లో ఉన్న గ్రేట్ బ్రిటన్ హౌజ్ ఆఫ్ పార్లమెంట్‌ను సందర్శించి, అందులోని హౌజ్ ఆఫ్ లార్డ్స్ మరియు హౌజ్ ఆఫ్ కామన్స్‌లను తెలంగాణ శాసన బృందం పరిశీలించారు. బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (CPA) కాన్ఫరెన్స్ అనంతరం స్టడీ టూర్లో భాగంగా UKలో తెలంగాణ శాసన బృందం పర్యటిస్తుంది.తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నర్సింహా చార్యులు, అధికారులు బ్రిటీష్ పార్లమెంట్‌ను సందర్శించారు.

## మార్కెటింగ్ శాఖ మంత్రిని కలిసిన
# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి....

● మార్కెట్‌లల్లో అభివృద్ధి పనుల కోసం చెర్మన్స్‌లతో కలిసి మంత్రిని కలిసిన బుయ్యని



**తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 15):** తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను బుధవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నగరంలో తుమ్మల దగ్గర కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యే మంత్రి దగ్గర ప్రస్థావించారు. ముఖ్యంగా తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, కోట్ పల్లీ, మార్కెట్ లకు సంబంధించి డీపీఆర్. పనుల విషయంలో మంత్రికి తెలిపారు. ఇందుకు సంబంధించి మంత్రి తుమ్మల వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రతిపాద నలు తయారు చేయాలి అని ఆదేశాలు ఇచ్చారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంట కోట్ పల్లీ మార్కెట్ కమిటీ చెర్మన్ అంజయ్య తదితరులు ఉన్నారు.

**To whom so ever it may be concerned**

Notice is given on behalf of my client SHEETAL PATIL, D/o. SHIVAJI PATIL, R/o. H.No.18-4-285, Kalvagadda, Aliyabad, Hyderabad, Telangana – 500 053. My client is proposing to purchase schedule mentioned property from BOLLA MANJULA, W/o. LATE. LATE. BOLLA NARSING RAO, R/o. H.No. 18-8-444/1/82, Ragavendra nagar, Uppuguda, Charminar, Falaknuma, Hyderabad, Telangana - 500 053. And 2 Others.

At the life of BOLLA VENKATAMMA, W/o. LATE. B. BAKKAIAH, executed the Registered WILL DEED, in favour her son BOLLA NARSING RAO, S/o. LATE. B. BAKKAIAH, vide Document No.184/2009, of Book III, Dated: 17-12-2009, Registered at S.R.O. Azampura.

- Bolla Venkatamma died intestate in the year 2021, Dated: 24-12-2021, vide Registration No.157, Application No.GBC02203421572, Dated: 03-02-2022, issued by Registrar of Births and Deaths, Circle No.4, Greater Hyderabad Municipal Corporation.
- Bolla NARSING RAO, also died intestate in the year 2021, Dated: 19-01-2021, vide Registration No. 315, Application No. GBC022102486331, Dated: 23-02-2021, issued by Registrar of Births and Deaths, Circle No.4, Greater Hyderabad Municipal Corporation.

**After the death of both BOLLA VENKATAMMA & BOLLA NARSING RAO,**

| S.No. | Name of Vendor | Relation Ship | Age |
|---|---|---|---|
| 1. | Bolla Manjula | Wife | 40 years |
| 2. | Bolla Ankansha | Daughter | 23 years |
| 3. | Bolla Hari Vardhan | Son | 21 years |

The said Vendors are being the legal heirs of the deceased.


The above said Vendor intending to sell the property to SHEETAL PATIL, who is proposing to avail loan and mortgage the below mentioned schedule property in favour my client PIRAMAL FINANCE LIMITED having one of its Office at________

This notice is caused calling for any claims/objections etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents with 15 days from the date of publication of this notice. In case, no objections are received my claient will proceed further and accept the mortgage treating that no claims objections on the said property, thereafter no claims or entertained.

Schedule of Property: All that the House No. 6-87(Old No.6-97), on Plot No. 412, in Survey Nos.59 to 62, admeasuring 120 Square yards or equivalent to 100.33 Square Meters, Situated at Sri Ram Colony, Jalpally Village, Balapur Mandal, under Jalpally Municipality, Ranga Reddy District, and bounded by: North: H.No.6-87/1 of Neighbours, South: H.No. 6-88 of Neighbour's, East: Road, West: Neighbour's House.

**Sd/- M. NAND KISHORE,** ADVOCATE
# 9-5-2/A, S.G.R. Colony, Opp: Sub Registrar Office, Champapet, Hyderabad 500 079. Mobile: 9391088300 Mail: nanda1686@gmail.com

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నేడు ఆత్మీయ సమ్మేళనం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 15): బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొన్నలని మండల శాఖ అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామం కుండే వెంకటేష్ ఫామ్ హౌస్ లో మండల ముఖ్య నాయకుల సమక్షంలో మండల బిజెపి కార్యవర్గం సభ్యులకు నియామక పత్రాలు అందజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు గురువారం రోజున ఉదయం 11 గంటలకు బిజెపి మండల నాయకుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉంటుందని , ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండల నాయకులు వాళ్ళ ఫ్యామిలీ కుటుంబ సభ్యులు పాల్గొన్నలని తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మౌనిక సుంకర బిజెపి రాష్ట్ర నాయకులు కందుల సంధ్యారాణి ఎక్స్ జెడ్పిటిసి రామగుండం పాల్గొననున్నారు. గట్టుపల్లి గ్రామంలోని కెసిఆర్ ఫామ్ హౌస్‌లో నిన్న జరిగిన రేవ్ పార్టీని బిజెపి మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందని , పవిత్రమైన వీరాంజనేయ గుడి సమీపంలో అసాంఘిక కార్యక్రమాలకు గతంలోని అధికార పార్టీ నాయకులు, ప్రస్తుత అధికారంలోఉన్న పార్టీ పెద్ద నేతల అండదండలతో కొనసాగుతున్నాయని తెలిపారు. రేవ్ పార్టీలో సంబంధం ఉన్నవారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎడల వీరందరికీ శిక్షలు పడే వరకు కెసిఆర్ ఫామ్ హౌస్ ను సీజ్ అయ్యేటట్లు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని సంబంధిత అధికారులకు హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మిద్దె సుదర్శన్ రెడ్డి ,చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్దోజు మాధవచారి, జిల్లా కార్యదర్శి ఆయిళ్ల యాదయ్య గౌడ్, కుండే వెంకటేష్, యాదయ్య, దేశ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల నూతన ఎంపిడిఓగా విజయలక్ష్మి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): మాడ్గుల ఎంపిడిఓగా పనిచేసిన పద్మావతి ఎస్సీ కార్పొరేషన్ ఈ.డిగా పదోన్నతిపై వెళ్ళగా జిల్లా ఉన్నతాధికారులు ఆమె స్థానంలో నూతన ఎంపిడిఓగా ఎవరిని కేటాయించలేదు.దీంతో ఈ యేడాది మార్చి 25 నుండి బుధవారం వరకు మండల పంచాయతి అధికారి వెజన్న ఇంచార్జ్ ఎంపిడిఓగా అధనపు బాధ్యతలు నిర్వర్తించారు. కాగా వికారాబాద్ జిల్లాలో పనిచేసిన జి. విజయలక్ష్మి బుధవారం మాడ్గుల నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆమెను ఎంపిఓ వేజన్న, మిషన్‌భగీరథ ఏఈఈ గాలి శ్రీనివాస్, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ ఏఈఈ కె. కృష్ణయ్య, ఏపిఓ నర్సింగ్, ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మండలంలోని అన్ని గ్రామాల అర్హులకు అందేలా శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించాలి

★అంతిరెడ్డిగూడ, వీర్లపల్లి, ఈదులపల్లిల్లో క్షేత్రపరిశీలన చేసి రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ సమాచార, ప్రసారకేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు

నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): పంటల సాగులో రైతులంతా ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడంతో పాటు ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ సౌజన్య కోరారు. విత్తనాల ఎంపిక మొదలుకొని పంటల సాగుకు వాడే ఎరువులు, పురుగుమందుల వరకు వ్యవసాయశాఖ వారి సూచనలు పాటించడం అన్నివిధాల మేలని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు నందిగామ మండలం అంతి రెడ్డిగూడ, వీర్లపల్లి, ఈదులపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ ద్వారా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన రైతులకు అందజేయబడ్డ కెఎన్ఎమ్-1638 రకం విత్తన పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పైరు పెరుగుదల, ఆరోగ్యంతో పాటు రైతుల అనుభవాలను శాస్త్రవేత్త సౌజన్య అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశా రు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామశివరాం, వ్యవ సాయ విస్థరణాధికారులు శిరీష, రవీందర్, రవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

★రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి అన్నారు. బుధవారం మండలంలోని జాపాల గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వ్యాధులు సోకకుండా రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, టీకాలు వేయించకపోతే పశువులలో పాలోత్పత్తి, సంతోనోత్పత్తి తగ్గుతుందన్నారు. నాలుగు నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు ఇప్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 92 పశు వైద్య బృందాల ద్వారా గ్రామ గ్రామానికి పశువైద్య సిబ్బంది వెళ్లి నవంబర్ 14 వ తేది వరకు పశువులకు టీకాలు వేస్తారని తెలియజేశారు.అనంతరం 150 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ మధుసూధన్, సహాయ సంచాలకులు డాక్టర్ వసంత కుమారి, మండల పశు వైద్యాధికారులు డాక్టర్ సుధా, డాక్టర్ వనజ కుమారి, శ్రీరాం రెడ్డి, ఆనంద రెడ్డి, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15): షాద్‌నగర్ మార్కెట్ యార్డులో మొక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ తెలిపారు. ఈ విషయమై బుధవారం మార్క్‌ఫెడ్ డిఎంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2025 ప్రారంభమైనందుకు మార్కెట్‌యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. మొక్కజొన్న పండించిన రైతులు గ్రామాలలో తక్కువ ధరకు మొక్కజోన్నను అమ్ముకొవద్దని, త్వరలోనే మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. మంచి నాణ్యత ప్రమాణాలు కలిగిన మొక్క జొన్నలను ప్రభుత్వ మద్దతు ధర 2400లకు అమ్ముకొవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ టి కరుణాకర్, మార్కెట్ కమిటి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్‌దే విజయం



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) : జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌దే విజయం అని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం మణికొండలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చే స్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఎంతో అభినందిస్తున్నారని కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నార్సింగి మర్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు గంఘాదర్, హర్షవర్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలు గల ఆహారం ఆరోగ్యానికి రక్షణ

★మహేశ్వరం సెక్టార్ సీడీపీవో శాంతి శ్రీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 15): పోషక విలువలు గల ఆహారం ఆరోగ్యానికి రక్షణగా నిలబ డుతుందని మహేశ్వరం సెక్టార్ సీడీపీవో శాంతిశ్రీ అన్నారు. పోషక మాసో త్సవాల సందర్భంగా సోమవారం కందుకూరు మండలం రాచులూరు సెక్టార్ అగర్‌మియాగూడ అంగన్వాడీ కేంద్రంలో పోషక,ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. రోజు తీసుకునే ఆహారంలో అన్ని రకాల తృణధాన్యాలను తీసుకోవాలని, తాజ పండ్లు,ఆకుకూరలు ఉండే విధంగా సూసుకోవాలన్నారు.బాలింతలు బిడ్డకు ఇవ్వడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఆడవారిలో ఋుతక్రమ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత,పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి,అంగ న్వాడీ టీచర్లు బాలమణి, శైలజ,శమంత, శోభ, కవిత, మంజుల, జాహంగీర్‌బీ, ఉపాధ్యాయులు,తల్లులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15): మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో 7సంవత్సరాలుగా పనిచేస్తూ, బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు రజితకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు రజితను పూలమాలలు, శాలువాలతో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులురాలు రజిత ఏడు సంవత్సరాలుగా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ తన సేవాకాలంలో సహకరించిన గ్రామస్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజారామేశ్వర్‌రెడ్డి, జి రాంచంద్రయ్య, రాములు, రవి, పులిందర్‌రెడ్డి, గణేష్, సురేష్, మాధవి, లగిత, శ్యామల, రాములమ్మ, వెంకట్‌రెడ్డి, భ్రమరాంబ, హరిత, రమాదేవి, రేణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ కింద పశుగ్రాసం విత్తనాల పంపిణీ

దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)ః
మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి గ్రామంలో దోమ మండలం లో పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయంసి చైర్మన్ పరశురాం రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులందరూ సకాలంలో గాలికుంటు టీకాలు వేయించుకొని పశువులు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పరిగి నియోజక వర్గస్థాయి లో ప్రతి పశువుల కొట్టం వద్దకి పశు వైద్య సేవలు అందించాలని మొబైల్ వ్యాక్సిన్ సేవలను జెండా ఊపి ప్రారంభించారు. ఏటీయంఏ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి 75% సబ్సిడీతో రాయితీ పశుగ్రాస విత్తనాలను రైతులకి అందించడం జరిగింది. స్థానిక నాయకులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధిలో పాడి పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏ డి డాక్టర్ అంకం రాజు మాట్లాడుతూ మండలంలోని సిబ్బందిని మూడు టీములుగా విభజించి ప్రతి గ్రామ గ్రామానికి ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు



ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. స్థానిక మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందన మాట్లాడుతూ అక్టోబర్ 15 నుండినెల రోజులపాటు ఈ ఉచిత గాలికుంటు టీకాలు కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గఏ టీ యం ఏ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి పరిగిఏ యం సి చైర్మన్ భూమన్న పరశురాం రెడ్డి దోమ మండల సొసైటీ చైర్మన్ ఏ.యాదవ రెడ్డి, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ తమన్న నరేందర్ రెడ్డి, రాకొండ అంతిరెడ్డి, ఏ టీ యం ఏ కమిటీ డైరెక్టర్లు లింగయ, రాజశేఖర్ రెడ్డి, నరసింహులు గౌడ్, రాజేష్ రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్స్ ప్రభాకర్ రెడ్డి, డి. శాంత కుమార్, ఏం. బందయ్య, ఈ.నరసింహులుతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, బి. యాదయ్య గౌడ్, నరేందర్ రెడ్డి,కుమ్మరి చెన్నయ్య, అర్జున్ రెడ్డి, విక్రం రెడ్డి, అనంత రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల పశు వైద్యాధికారి డాక్టర్ కే. ఆనంద్ దోమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 విజేతకు దళిత సంఘాల ఘన సన్మానం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ -1 ఫలితాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిస్ట్రిక్ రిజిస్టర్ గా ఉద్యోగం సాధించిన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన తుప్పలి మౌనిక అశోక్ కుమార్ దంపతులను దళిత,ఎంఆర్పీఎస్,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి జంబు వెంకటయ్య, నాగని వెంకట్ రాములు, గుండుమల్ల బందయ్య, తుప్పలి ఆనంద్ కుమార్, బైండ్ల బాలకృష్ణరావు, సాలేటి రవికుమార్, పోతగళ్ల గోపాల్, మొగులయ్య, సాలెటి వెంకట్, రాము, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఘనంగా 'వరల్డ్ అనాటమీ డే'

- మృతదేహ దాతల కుటుంబాలకు సన్మానం
- వైద్య విద్యలో అనాటమీ ప్రాముఖ్యతపై అవగాహన

మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్, 15) :
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న జరుపుకునే వరల్డ్ అనాటమీ డేను పురస్కరించుకొని, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (MIMS), ఘన్‌పూర్ వారు సోమవారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ శరీర నిర్మాణ శాస్త్రానికి పునాదులు వేసిన ఆండ్రియాస్ వెసాలియస్ (Andreas Vesalius) జ్ఞాపకార్థంగా ఈ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది.

ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో అనాటమీ ప్రాముఖ్యత, వైద్య విద్యలో మృతదేహాల అవసరం, మానవ శరీర దానంపై అవగాహన వంటి అంశాలపై అధ్యాపకులు, వైద్య విద్యార్థులు చర్చించారు. కార్యక్రమంలో తమ కుటుంబ సభ్యుల మృతదేహాలను వైద్య కళాశాలకు దానం చేసిన కుటుంబ సభ్యులను సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి మాట్లాడుతూ,.. "మృతదేహ దానం మానవతా పరమార్థానికి ప్రతీక. వైద్య విద్యార్థులు అనాటమీని నేర్చుకునేందుకు మృతదేహాలు అత్యంత అవసరం. ప్రతి కుటుంబం ఈ దాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని అన్నారు.

వైద్య కళాశాలలకు ప్రతి సంవత్సరం కనీసం 10 నుంచి 15 మృతదేహాలు అవసరమవుతాయని, కానీ



ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలు, ఆచారాలు కారణంగా దానాల సంఖ్య తగ్గిపోతుందని వైద్యులు తెలిపారు. మానవ మృతదేహ దానం ద్వారా భావితరాలకు జ్ఞానం అందించే సత్కార్యం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తండ్రి కాజా రామ్మోహన రావు మృతదేహాన్ని దానం చేసిన కాజా కళ్యాణ చక్రవర్తి,తండ్రి బచ్చలికూర చిన్నరాములు మృతదేహాన్ని దానం చేసిన శ్రీ గోవర్ధన్,సోదరి చంద్రిక ఉపాధ్యాయ మృతదేహాన్ని దానం చేసిన చెల్లెలు రేఖ ఉపాధ్యాయ, తమ్ముడు అశోక్ ఉపాధ్యాయలను ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రెసిడెంట్, MIMS; డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్, MIMS ఘనంగా సన్మానించారు.

"ఈ దానాలు మంచి వైద్యులను తయారు చేయడంలో అమూల్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఈ సేవలో భాగమవ్వాలి," అని ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ అన్నారు.

ఈ కార్యక్రమంలో గంజి ఈశ్వర లింగం శారద, వ్యవస్థాపకులు – అమ్మ ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్; డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్, MIMS; డా. బిమల్ దేవి, అనాటమీ విభాగాధిపతి; డా. సుబ్బారావు, ENT విభాగాధిపతి; డా. మౌనిక, అనాటమీ విభాగ అధ్యాపకులు; జూనియర్ వైద్యులు, పీజీ విద్యార్థులు, 2024 మరియు 2025 బ్యాచ్ వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మృతదేహ దానం – మానవతా మహోపకారం:**
"మానవ శరీరం దానం అనేది ఒక అమూల్యమైన సేవ. వైద్య విద్యకు అది ప్రాణాధారం. భావితర వైద్యుల కోసం ప్రతి కుటుంబం ముందుకు రావాలి." – మెడిసిటీ ఇన్స్టిట్యూట్ అధికారులు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన కీసర సెరినిటి విద్యార్థిని ప్రవళిక

కీసర,మేజర్ న్యూస్,
(అక్టోబర్ 15):69వ ఎస్.జి.ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కీసర సెరినిటీ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబర్చింది. రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ ఇండోర్ స్టేడియం లో క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ జిల్లా, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాల (క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఫైనల్ అండర్ 14 కబడి బాలికల విభాగంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రథమస్థానం సాధించుకోవచ్చుకోగా కీసర సెరినిటీ విద్యార్థిని కె.ప్రవళిక రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రవళికను పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ మధుసూదన్, అడ్మిస్ట్రేషన్ ఫాదర్ కుమార్‌లు ప్రత్యేకంగా ప్రశంసించారు.



## 18న బంద్‌ను విజయవంతం చేయాలి

- బీసీ సంఘ నాయకులు



వికారాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)ః
వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో బీసీ సంఘాల నాయకులతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లైబ్రరీ చైర్మన్ జి లక్ష్మణ్ అన్ని కుల సంఘాలకు బంద్‌ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి యాదవ్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు పార్టీలకతీతంగా బందులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జి.అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజు డిఆర్ శేఖర్ ముదిరాజ్ వడ్డెర సంఘం అధ్యక్షులు అంజయ్య యాదవ సంఘం అధ్యక్షులు శంకర యాదవ్ వెంకట దాస్ మాజీ సర్పంచ్ ఎక్స్ జడ్పిటిసి సభ్యులు శివరాజు అడ్వకేట్ రాజశేఖర్ గౌడ్ సంఘం నుంచి సత్యనారాయణ గౌడ్ రాములు గౌడ్ కుమ్మర సంఘం అధ్యక్షుడు మారుతి గారు కోడి లక్ష్మణ్ ఎల్లయ్య గారు జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తులు

## మర్పల్లి ఎంఇఓ కే.అంజిలయ్య..



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్15):
మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోవిధులు నిర్వహించుటకు గాను తాత్కాలిక పద్ధతిన నియమాలకాలు చేపడుతున్నట్లుమర్పల్లి మండల ఎంఇఓ కే అంజిలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్కావెంజర్ పోస్టుకు గాను ఏడవతరగతి ఉత్తీర్ణులై ఉండాలనీ మరియూ మోడల్‌స్కూల్ నందు హెడ్‌కుక్కు ,మరియు వాచ్‌మెన్ పోస్టులకుగాను దరఖాస్తులు చేసుకో వచ్చుననీ ఆయన తెలిపారు. పదవతరగతి ఉత్తీర్ణులై మండలానికి చెందిన 25 నుండి 55 సంవత్సరాల వయస్సు గలమహిళలు దరఖాస్తు చేసుకోవచ్చుననీ మర్పల్లి మండ లవిద్యాధికారి కే.అంజిలయతెలిపారు.

# అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి




## డాక్టర్ జీ.మహేంద్రకుమార్‌రెడ్డి
## గూడూరులో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ 320ఏ జిల్లా గవర్నర్ డాక్టర్. మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. దివంగత భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను సోమవారం మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కలాం విద్యార్థులను అత్యంత విలువైన దేశీయ వనరులుగా భావించారన్నారు. విద్యార్థులు తమ ఆశయాలను కలలుగా కని సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తూ ఆయన తయారు చేసిన పది సూక్తులను పాటిస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం నేత్రాలయ సౌజన్యంతో ఉచితంగా నిర్వహించబడే కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కలాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటవస్తువులు, నోట్ బుక్‌లు అందించారు.కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జోన్ చైర్మన్ ఇమ్మిడి బుచ్చయ్య, శంకర్,వేణుధర్‌రెడ్డి, చిరంజీవి,చంద్రశేఖర్, లయన్స్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, జిల్లా సెక్రటరీ ఐనవోలు మహేందర్‌రెడ్డి, ఎవరెస్ట్ క్లబ్ అధ్యక్షలు సుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు కిషన్, శకర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

## -మండల పశువైద్యాధికారి డా.వి.శిరీష



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15)ః
పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డా.వి.శిరీష అన్నారు. గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఆలూర్, మున్సిపాలిటీ పరిధిలోని పల్లుగ్గట్ట, దామరిగిద్ద వార్డుల్లో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. పశువులకు ఈ వ్యాధి ప్రాణాంతకరం కాకపోయిన ఇబ్బందులు ఎదురవుతాయని, వ్యాధి సోకితే పశువుల ఎదుగుదల, పాల దిగుబడి తగ్గిపోతుందన్నారు. 6నెలలకోసారి తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలన్నారు. అక్టోబర్ 15నుంచి నవంబర్ 14వరకు నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

గ్రామాల వారిగా టీకాల కార్యక్రమం

16న ఆలూరు-2, దేవునిఎర్రవల్లి, 17న ఆలూరు-3, ఇబ్రహీంపల్లి, 18న మీర్జాగూడ, చేవెళ్ల, 21న న్యాలట, మల్కాపూర్, 22న రామన్నగూడ, కేసారం, 23న సింగప్పగూడ, పల్లుగ్గట్ట, 24న అంతారం, కందవాడ, 25న కౌకుంట్ల, కందవాడ, 27న కౌకుంట్ల, ఎర్రోనికోటాల, మల్లారెడ్డిగూడ, 28న తల్లారం, నారాయణదాస్‌గూడ, 29,30న తంగడపల్లి, గుండాల, 31న నవులాయపల్లి, హస్తేపూర్, అల్లవాడ, నవంబర్ 1న నాంచేరి, కిష్టపూర్, అల్లావాడ,3న ఖానాపూర్, జాల్లగూడ, 4న రేగడిఘనాపూర్, పామెన, 6, 7న ఊరెళ్ల,చన్‌వెల్లి, 8న కమ్మెట, బస్తేపూర్, 10న కమ్మెట, ముడిమ్యాల, 11న గొల్లపల్లి, రావులపల్లి,12న ధర్మసాగర్, కుమ్మెర, 13న ఎన్కేపల్లి, లొద్ది, 14న దేవరంపల్లి గ్రామాల్లో రెండు టీంలు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తారని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గర్భిణీలు తప్పని సరిగా ఆకు కూరలు తినాలి : ఐసీడిఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న





కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15): గర్భిణీలు తప్పని సరిగా ఆకు కూరలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడిఎస్ సూపర్‌వైజర్‌జ్యోత్స్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముట్పుర్‌లోని రైతు వేదికలో కొందుర్గు సెక్టార్ ఐసీడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్న ప్రసాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో లభించిన వస్తువులతో వివిధ పదార్థాలను తయారుచేసి, ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, రాజమ్మ, గర్భిణీలు, బాలింతలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) ః మాజీ భారత రాష్ట్రపతి, భారతరత్న డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ఆర్‌కె. సర్కిల్‌లో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి కలాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలల నరేష్, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, దేవేందర్, నాగిరెడ్డి, మధు, శేషు, వేణు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు పదోన్నతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15)ః చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. చేవెళ్ల ఆర్డీవోగా 13నెలల పాటు రెవెన్యూ సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలందించారు. చేవెళ్ల ఆర్డీవోగా అతి తక్కువ కాలంలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ఆర్డీవోకు పదోన్నతి లభించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

# బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15)ః పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్‌గౌడ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు మాల చందు అధ్యక్షతన విద్యార్థులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి కార్యాలయం ఏవో రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులను బలవంతంగా వసూల్ చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రైవేట్ యాజమన్యాల నుంచి సర్టిఫికేట్లు పొందలేక విద్యార్థులకు చదువులకు వెళ్లాలేకపోతున్నారని బకాయిలు వెంటనే విడుదల చేయలేకపోతే సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు యశ్వంత్, సభ్యులు ఇర్ఫాన్, శ్రీశైలం, మణి, విష్ణు, రిషిగౌడ్, వేణు, శివ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నాగిల్లకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేక ప్రజలతో పాటు పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు నాగిల్ల స్కూల్ డెవలప్‌మెంట్ అండ్ సర్వీస్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.ముఖ్యంగా నాగిల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలోని గుడితాండ, కాట్రగానితాండ, కొర్రతాండ, ఫిరోజ్‌నగర్ గ్రామాల నుండి సుమారు 150 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొరకు వస్తుంటారని, వీరందరికి పాఠశాలకు వచ్చి పోవడానికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేక చాలమంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యకు దూరమవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం స్కూల్ డెవలప్‌మెంట్ అండ్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుతల రమేష్, ఉపాధ్యక్షులు వడ్త్యా సోమానాయక్, ఉడుతల రాజు, గడల సత్యనారాయణ, గౌరవ సలహాదారు ఎండి జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి, కోశాధికారి చాట్ల శ్రీను, సభ్యులు పాలకూర్ల శివ తదితరులు ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ వెంకటనరసప్ప, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ రాజేష్‌లను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూట్‌ను పరిశీలించి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించడానికి కృషిచేస్తామని ఆర్టీసి అధికారులు హామి ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు వివరించారు.

## ఫ్రెండ్స్ యూత్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యాక్షుడుగా పుల్లారెడ్డి యాదయ్య



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15) : తలకొండపల్లి ఫ్రెండ్స్ యూత్ నూతన కార్యవర్గాన్ని బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సమీపంలోని ఫ్రెండ్స్ యూత్ భవనంలో బుదవారం నూతన క్యావర్గాన్నా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యాక్షులు పుల్లారెడ్డి యాదయ్య, ఉపాధ్యాక్షులు పోచారం గిరిదర్‌రెడ్డి, గౌరవ అధ్యాక్షులు పుట్ట పాండు, ప్రధాన కార్యదర్శి డి గిరిబాబు, కార్యదర్శి ఇ శ్రీకాంత్, కోశాదికారి కె కృష్ణ, సలహాదారులుగా ఎన్ కృష్ణ, ఎన్ చెన్నయ్య, ఎం హరిలాల్, కె అంజనేయులు, యూ మల్లేష్‌లను ఎన్నకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి మేమోండోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కార్యవర్గం తదితరులు పాల్గోన్నారు.

బీసీలకు 42శా తం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే

# లోకల్ బాడీస్ ఎన్నికలు నిర్వహించాలి...

● బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి జై కొట్టిన అఖిలపక్షం ● బీసీ సంఘాల సన్నాహాక సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు

● ధూమ్ ధామ్‌గా సాగిన ప్రోగ్రామ్

**తాండూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):**

బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్రంలో జరిగే బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అఖిలపక్షం జై కొట్టింది. హైకోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంకోర్టుకు వెళ్లాలని అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని అఖిలపక్షంతో సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించవద్దని తాండూరులో బుధవారం నాడు జరిగిన అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. బుధవారం తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ ఆల్‌లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే పరిష్కార మార్గాలు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ జేఏసీ నాయకులు కందుకూర్



రౌండ్ సమావేశంలో మాట్లాడుతున్న నేతలు.

రాజ్ కుమార్ మరియు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు బీసీ సంఘాల బీసీ మేధావుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 18 వ తారీఖున జరిగే బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.

ఈ సమావేశంలో కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్, టీజేఎస్, సిపిఐ, సిపిఎం, రాజకీయ నాయకులతో పాటు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంఘాల అధ్యక్షులు మరియు కుల సంఘాల అధ్యక్షులు ప్రజా సంఘాల అధ్యక్షులు మహిళా సంఘ అధ్యక్షులు అడ్వకేట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



బీసీ ఉద్యమంకు జై కొట్టిన అఖిల పక్షం.


# గాలికుంటు వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

● పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

● కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహా

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15 ):**


పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధితో పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహా అన్నారు. బుధవారం స్థానిక పశువైద్య శాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నోహా మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాల్లో పశువుల్లో తీవ్రమైన జ్వరంతో నిరసించడం, నోటి నుంచి తీగల వలే చొంగ కారుతూ ఉంటుందన్నారు. కాలి గిట్టలు, నోటి వద్ద పుండ్లు ఏర్పడతా యన్నారు. ఈ వ్యాధి కారణంగా పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడంతో పాటు పశువుల పని సామర్థ్యం అంతే స్థాయిలో తగ్గుతుందన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వైద్యంపై నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోతాయన్నారు. పశువులకు ముందు జాగ్రత్త చర్యగా రైతులు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. బుధవారం కొడంగల్, గుండ్లకుంట, ఎరన్‌పల్లి, ఆశమ్మకుంట తండా, కొండారెడ్డిపల్లి, బుల్కాపూర్, ఉడిమేశ్వరం, పాత



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న డాక్టర్ నోహా, సిబ్బంది

కొడంగల్, ఐనన్‌పల్లి, చిట్లపల్లి, ఖాజఅహ్మద్‌పల్లి, పోచమ్మకుంట, మైసమ్మకుంట తండాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటయ్య, శేఖరయ్య, జహీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు రాక నోడల్ అధికారి ముందు నిరసన



నోడల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అతిథి అధ్యాపకులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)ః ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న తమ 9 నెలల జీతాలను చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా నోడల్ ఆఫీసర్ శంకర్ నాయక్ ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరానికి సంబంధించిన 4నెలల జీతాలు ఇప్పటివరకు రాలేదని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభయ్యి 5నెలలు గడుస్తున్నా కూడా ఇంకా జీతాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9నెలలు జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ, కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. చేసిన అప్పులు తీర్చలేక సమాజంలో అవమానాన్ని ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే అధ్యాపకుల జీవితాల్లోనే వెలుగు లేకుండా పోయిందని, వీలైనంత తొందరగా పెండింగ్ జీతాలను విడుదల చేసి, మమ్మల్ని మా కుటుంబాలని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సకాలంలో జీతాలు రాక, రెనివల్ రాక అతిథి అధ్యాపకుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయ న్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, శాంతియుతంగా మాకు రావలసిన వేతనాలను మేము అడుగుతున్నామని, మా జీతాలు చెల్లించే వరకు విధులకు హాజరుకాబోమని పేర్కొన్నారు. జీతాలు రాని కారణంగా వికారాబాద్ జిల్లాలో గల 47 మంది అతిథి అధ్యాపకులు తమ విధులను బహిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అతిథి అధ్యాపకులు పి. శ్రీనివాస్, యు. రవి, క్రిష్ణవేణి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)ః** దోమ మండలపరిధిలోని ఊటుపల్లి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ యం. గోపాల్ నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమంలోని స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఈ. రమేష్ గౌడ్, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాండూరు నియోజకవర్గం స్థాయి

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం...

● హాజరు కానున్న రాష్ట్ర స్థాయి నేతలు

● ఎమ్మెల్యే బుయ్యని అధ్యక్షతన సమావేశాలు

తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):తాండూరు నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నేడు గురువారం నాడు జరుగనుంది. తాండూరు టౌన్‌లోని కొకట్ రోడ్ మార్గంలో గల వెంకోబ పంక్షన్ హల్, అలాగే పెద్దేముల్ రోడ్ మార్గంలో ఉన్న శ్రీ కన్వీన్షన్ హల్‌లో ఈ సమావేశాలు ఏర్పాటు చేశారు.ముందుగా వెంకోబ హల్‌లో ఉదయం 11గంటలకు యాలాల, బషీరాబాద్. మండలాల నేతలకు తర్వాత మధ్యాహ్నం మూడు గంటలకు తాండూరు టౌన్‌తో పాటు తాండూరు రూరల్, పెద్దేముల్ మండలాల శ్రేణులకు ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణజిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశాల్లో భాగంగా తాండూరు లో కూడా ఏర్పాటు చేశారు.ఈ సమావేశాలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జార్వర్ సూరజ్ సింగ్ ఠాగూర్,పీసీసీ అబ్జార్వర్ బెల్లయ్య నాయక్ తదితరులు హాజరు కానున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి - ఎమ్మెల్యే మల్లారెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) :** మెరుగైన వైద్య సేవలు పొందడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లికి చెందిన లక్ష్మణ్ నాయక్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బోయిన్పల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారు అని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఇది ఎంతో తోడ్పడుతోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్, ఉద్యమ కారుడు గెల్లు శ్రీనివాస్, నాయకులు నర్రి కాశయ్య కురుమ, డి. నర్సింహా, అయోధ్య, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టండి

● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

● మేడ్చల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్,15):**

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని, అందుకు అవసరమైన చర్యలన్నీ సకాలంలో తీసుకోవాలని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,..

"ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రం చరిత్రలోనే అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించింది. ఇది స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక రికార్డు స్థాయి విజయం" అని తెలిపారు. అధిక దిగుబడికి అనుగుణంగా కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.




కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు రవాణా వసతులు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు వ్యయానికి వెనుకాడరాదని, రైతులు ఎక్కడా నిరీక్షించకుండా కొనుగోలు వివరాలు వెంటనే నమోదు చేసి 48 గంటల్లో చెల్లింపులు పూర్తిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లతో సమన్వయం కొనసాగించాలని, ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు సిద్ధంగా ఉందని తెలిపారు. గత యాసంగి సీజన్‌లో అధికారులు సమన్వయంతో మంచి ఫలితాలు సాధించారని గుర్తుచేస్తూ, ఈ వానాకాలంలో కూడా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు.

అధికారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తాను లేదా పౌర సరఫరాల కమిషనర్‌ను సంప్రదించాలని మంత్రి సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు మేడ్చల్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.



# పర్యాటకుల భద్రతే లక్ష్యంగా పని చేయాలి

● టూరిస్ట్ పోలీసులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి కె. నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):**

పర్యాటకుల భద్రతే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీ జ్ఞానేశ్వర్ తో కలసి ఇటీవల జిల్లాకు చెందిన "టూరిస్ట్ పోలీస్" అధికారులుగా "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్" నందు ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లడుతూ.... రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసి, పర్యాటకులకు అత్యుత్తమ భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తొలిసారిగా ప్రవేశపెట్టింది అని, పర్యాటకుల భద్రత, రక్షణ విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అనంతగిరి అటవీ ప్రాంతం, కోట్‌పల్లి రిజర్వాయర్ వంటి కీలక ప్రాంతాల్లో మరియు పర్యాటకులు వచ్చే మార్గాల్లో టూరిస్ట్ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అధికారులు పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి యాత్ర ఆహ్లాదకరంగా ఉండేందుకు మార్గదర్శనం చేస్తూ, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ప్రత్యేక శిక్షణలో భాగంగా అధికారులు నేర్చుకున్న కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విపత్తుల నిర్వహణ, పర్యాటక ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, మరియు ప్రథమ చికిత్స వంటి అంశాలను విధుల్లో సమయస్ఫూర్తిగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా, పర్యాటక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ,ప్రత్యేక నిఘా ఉంచి, శాంతిభద్రతలను పటిష్ఠంగా కాపాడాలని స్పష్టం చేశారు. టూరిస్ట్ పోలీసులు స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ నూతన వ్యవస్థ వికారాబాద్ పర్యాటక ప్రాంతాల ప్రతిష్ఠను ఇనుమడింపజేసి, పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుతుందని ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):** వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. దేవాలయ విస్తరణలో బాగంగా సుమారు 8000 గజాలలో భూ సేకరణకు సంబంధించి ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో మాట్లాడారు. భూమి విలువ, ఇండ్ల విలువను బట్టి నష్టపరిహారంతో పాటుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని చెల్లించడం జరుగుతుందన్నారు. పై విదంగా ఇండ్ల నష్ట పరిహారంతో పాటుగా స్వచ్చందంగా ఇవ్వడానికి అంగీకరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్ఓ మంగీ లాల్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఆలయ ఇ ఓ రాజేందర్ రెడ్డి, తహసిల్దార్ రాంబాబు, జి సెక్షన్ సుపరింటెన్డేంట్ నఫీజ్ పాతిమా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాలాజీనగర్‌తాండకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

● బాలాజీనగర్‌తాండలో భోగ్ బండార్ కార్యక్రమానికి హాజరు ● ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15):**



ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్ మండలం బాలాజీనగర్‌తాండకు గురువారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి రానున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు తెలిపారు. బాలాజీనగర్‌తాండలో ఉదయం 11 గంటలకు నిర్వహించే భోగ్ బండార్ కార్యక్రమంలో సుంకరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించను న్నట్లు ఆయన వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సుంకిరెడ్డి అభిమానులు, ఫౌండేషన్ సభ్యులు బాలాజీనగర్‌తాండకు తరలిరావాలని రచ్చ శ్రీరాములు కోరారు.

# త్రాగునీటి పైప్ లైన్‌కు మరమ్మత్తులు





సూర్య
15 Oct 2025 - Page 8
వృధాగా పోతున్న త్రాగునీరు
పట్టించుకోని హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):సూర్య కథనానికి అధికారులు స్పందించారు. త్రాగునీటి పైప్ లైన్ కి మరమ్మత్తులు చేయించి, నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20వ వార్డులో పైప్ లైన్ లీకేజీ అయి నీరు వృధా కావడంతో, బుధవారం "వృధాగా పోతున్న త్రాగునీరు" అనే శీర్షికను సూర్య దినపత్రిక ప్రచారం చేసింది. ఈ కథనానికి జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, హెచ్ఎం డబ్లూఎస్ అధికారులు స్పందించి, వృధాగా పోతున్న త్రాగునీటి పైప్ లైన్ కు సిబ్బందితో మరమ్మత్తులు చేయించారు. మున్సిపాలిటీలో త్రాగునీరు వృధా కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, హెచ్ఎమ్ డబ్ల్యుఎస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.

# అద్భుతాలు చేయాలి..

## అంతర్జాతీయంగా ఎదగాలి



**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 15):** చిన్నతనంలోనే పులి పిల్లలా అద్భుతాలు చేసి చరిత్ర సృష్టించడం మామూలు విషయం కాదని, ఇలాంటి బాలికల అవసరం దేశానికి ఎంతో ఉందని, జర్నలిస్టులు కేపి, లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కూతురు భవ్య తేజ అండర్ 17 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకాన్ని సాధించిన నేపథ్యంలో బుధవారం బాలికను ఘనంగా శాలువాతో సత్కరించారు. జంగయ్య తన కూతురుతో కలిసి బుధవారం జర్నలిస్ట్ కేపి స్వగృహానికి చేరుకొని బాలికను పరిచయం చేశారు. బాలికకు తమ ఆశీస్సులు కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక తాను ఎంచుకున్న రంగంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగి అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. బాలికకు తాము నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత తరుణంలో ఇలాంటి యుద్ధ విద్యల్లో బాలికలు ఆరితేరవలసిన అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# స్వర్ణామృతప్రాసనతో బంగారు భవిష్యత్తు

**● పిల్లల ఆరోగ్యం కోసం మధుకర్ సేవా సమితి ముందడుగు ● దమ్మాయిగూడలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించిన సేవా కార్యక్రమం**





**కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్,15):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఎస్ ఎస్ కార్యాలయం 'బృందావనం నిలయం' వద్ద మధుకర్ స్మారక సేవా సమితి, సికింద్రాబాద్ వారిసౌజన్యంతో స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పుష్యమీ నక్షత్రం సందర్భంగా అక్టోబర్ 14న ప్రారంభమైన ఈ కార్యక్రమం 15వ తేదీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సమితి కోశాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, స్థానిక సభ్యులు వంగేటి బాల్ రెడ్డి, వరాహగిరి వెంకటకృష్ణ, జొన్నలగడ్డ వెంకటరమణ, కంచుకంట్ల యాదగిరి, వంగేటి అంజి రెడ్డి, కె.వీ.వి. సత్యనారాయణ, జీకుర్ రాజు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాయిపల్లి గ్రామంలోని జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న "జనహిత జానకి జీవన్ స్కూల్ (Physically Challenged) కు చెందిన 17 మంది ప్రత్యేక పిల్లలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ స్కూల్ నిర్వాహకులు శ్రీదేవి మరియు అధ్యాపక బృందం స్వయంగా వచ్చి చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం చేయించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 175 మంది చిన్నారులు స్వర్ణామృత ప్రాసనను చుక్కల రూపంలో స్వీకరించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ కార్యక్రమం ఆర్ ఎస్ ఎస్ కార్యాలయం, బృందావనం నిలయంలో నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమితి విజ్ఞప్తి చేసింది.

## పాక్షికంగా దెబ్బతిని ప్రమాద భరితంగా మారిన పెద్ద చెరువు తూము

**● నూతనకల్ రైతుల ఆందోళన ● తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) :** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామ పెద్ద చెరువు తూము పాక్షికంగా దెబ్బతినడంతో, అది ప్రమాదభరితంగా మారిందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము పాతదైన కారణంగా వరుస వర్షాల సమయంలో భాగం కూలిపోవడంతో చెరువులో నిల్వ నీరు వృథాగా వాగులో కలుస్తోందని వారు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి చెరువులు ప్రధాన ఆధారం కాగా, నూతనకల్ పెద్ద చెరువు తూము ఇలాగే వదిలేస్తే మిగిలిన భాగం కూడా ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరించారు. రోజురోజుకూ పగుళ్లు పెరుగుతున్నాయని, చెరువు నీరు బయటకు వృథాగా పోతుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

"తూము పూర్తిగా కూలిపోకముందే ప్రభుత్వం స్పందించాలి. చెరువు పక్కనే ఉన్న పొలాలకు నీరు అందక సాగు దెబ్బతింటోంది. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలి," అని రైతులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు కూడా చెరువు సమీపంలో సంచరించే వారికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తక్షణమే నీటిపారుదల శాఖ అధికారులు (సైట్)కు వెళ్లి పరిశీలించి, బలపరిచే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ఇరిగేషన్ అధికారి ఇర్షద్ మాట్లాడుతూ,... "నూతనకల్ పెద్ద చెరువు తూము పాక్షికంగా దెబ్బతిన్న విషయం మాకు తెలిసింది. సైట్‌ను పరిశీలించి తక్షణ మరమ్మత్తు చర్యలు చేపడతాం. చెరువు భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం," అని తెలిపారు.

## తూంకుంట మేనేజర్ శ్రావణ్ కుమార్‌ను బదిలీ చేయండి : శేఖర్

**● అధికారిగా కాకుండా బీఆర్ఎస్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారు - ఆరోపణ**

**శామిర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్, 15):** తూంకుంట పురపాలక సంఘం మేనేజర్ ఎ శ్రావణ్ కుమార్‌ను తక్షణం బదిలీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్‌కి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. శేఖర్ తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, శ్రావణ్ కుమార్ గత ఐదు సంవత్సరాలుగా తూంకుంట పురపాలక సంఘం పరిధిలో మేనేజర్‌గా కొనసాగుతూ, అధికారిగా కాకుండా బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయన పురపాలక కార్యాలయానికి వచ్చే టీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లేదా సాధారణ ప్రజలు తమ సమస్యలతో వస్తే వాటిని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పుర పాలక కార్యాలయానికి సంబంధించిన అన్ని విషయాల్లో రాజకీయ పక్షపాతం స్పష్టంగా కనబడుతోందని శేఖర్ అన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలకు సేవలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అధికార పదవిలో ఉన్న వ్యక్తి రాజకీయ పక్షపాతం ప్రదర్శించడం తగదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇలాంటి ఫిర్యాదులు ఎ శ్రావణ్ కుమార్‌పై పలుమార్లు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను మేడ్చల్ నియోజకవర్గ పరిధి వెలుపల మరోచోట పోస్టింగ్ ఇవ్వాలని కమిషనర్ అండ్ డైరెక్టర్‌కి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



## డ్రగ్స్‌పై అవగాహనకు పాట చిత్రీకరణ



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 15):** డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామానికి చెందిన దర్శకుడు ఈర్లపల్లి రమేశ్ పాటను చిత్రీకరిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మత్తు పదార్థాలకు బానిసయ్యే యువకులకు పోలీసులు ఇచ్చే కౌన్సిలింగ్‌కు సంబంధించిన సన్నివేశాలను స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో చిత్రీకరించారు. ఎస్సై యాదగిరి, పోలీసు సిబ్బంది షూటింగ్ సన్నివేశాల్లో నటించారు. ఈ సందర్భంగా ఈర్లపల్లి రమేశ్ మాట్లాడుతూ చదువుల్లో రాణించాలని, కన్నవారిని బాగా చూసుకోవాలనే ఆశలతో కళాశాలలో అడుగుపెట్టే విద్యార్థి మాదక ద్రవ్యాల మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంటున్నారన్నారు. ఇదే అంశాన్ని షార్ట్ ఫిల్మ్‌లో పాట రూపంలో చూపించి యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. షూటింగ్‌లో దాదాపు 30 మంది ఆర్టిస్టులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## కె.జి.బి.వి బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ పి. గ్యామా





**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):** విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఎంపీడీఓ పి. గ్యామా అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని కె.జి.బి. వి.బాలికల పాఠశాలను మండల విద్యాధికారి వెంకట్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తరగతి గదులను, వాష్ రూము లను,వంట గదులను పరిశీలించి బియ్యం , పప్పులు నాణ్యగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. బియ్యంలో పురుగు లు, రాళ్లు ఉండకుండా చూడాలని, అలాగే తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... ఈ సంవత్సరం బాగా చదివి వంద శాతం మార్కులు సాధించాలని సూచించారు. మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలు న్నా యా, ఆరోగ్య పరీక్షలునిర్వహిస్తున్నారా, విద్యార్థుల తో వివరాలుఅడిగి తెలుసుకున్నారు. వంట గదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మెనూ ప్రకారము భోజనం పెట్టాలని. ఈ సందర్బంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15)**

సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ దాడిలో భారీగా రేషన్ బియ్యం పట్టుబడిన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుల్కచర్ల మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో సూమారు 150బస్తాలు (75క్వింటాళ్ళు) నిల్వచేసినట్లుగా విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు బుధవారం సాయంత్రం దాడులు చేయగా 75క్వింటాళ్ళ సన్నబియ్యం లభ్యం కావడం జరిగింది. కాగ వాటిని సీజ్ చేసి అట్టి సమాచారాన్ని స్థానిక పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు సివిల్ సప్లై అధికారుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని నిల్వచేయరాధని సూచించారు.

## కుమ్మరి బస్తిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి కుమ్మ రి బస్తిలో బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. పలుచోట్ల స్ట్రీట్ లైట్లు వెలగట్లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పోరేటర్ వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందిని పిలిపించి బాగు చేయించారు. ఎర్తింగ్ కు గురై షాక్ వస్తున్న ఇనుప పోల్స్ ను మార్చాలని ఎలక్ట్రిసిటీ ఏ.డి.ఈ చంద్రశేఖర్ కు, కార్పొరేటర్ ఫోన్ చేశారు. స్థానిక శివాజీ పార్కులో మెయింటె నెన్స్ కి సంబంధించి ఆర్టికల్చర్ డిపార్ట్ మెంట్ వారు నెలసరి చెల్లించాల్సిన 7వేల రూపాయలు వెంటనే కాలనీవాసులకు అందజేయాలని కార్పోరేటర్ శ్రవణ్, అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్స్ సిబ్బంది నరసింహ, విజయ్ కుమార్, కాలనీ వాసులు జై కృష్ణ, అశోక్, శంకర్,అంజి, ఆనం ద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురికాలనీ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీలలో నిర్వహించిన మన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కాలనీలలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించి కాలనీలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం కోసం మన్సూన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ నీలిమ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ అధ్యక్షులు మూర్తి, విజయపురి కాలనీ ఫేస్ – 2 అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, మహేందర్‌రెడ్డి, విజయ్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనిబిక్ ఫుడ్స్ కొత్త సీఈఓగా అజయ్ బతీజా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ కుకీస్, బిస్కెట్లు, స్నాక్ ఉత్పత్తుల సంస్థ యూనిబిక్ ఫుడ్స్ తన కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అజయ్ బతీజాను నియమించింది. ఎఫ్ఎంసీజీ, పానీయాల రంగాల్లో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన అజయ్ బతీజా, ద కోకా–కోలా కంపెనీలో 18 ఏళ్లకు పైగా కీలక పదవుల్లో పనిచేశారు. ఇండియా, సౌత్ ఆసియా దేశాల మార్కెట్లలో బ్రాండ్ వ్యూహాలకు దిశానిర్దేశం చేశారు. యూనిబిక్ ఫుడ్స్ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ "బ్రాండ్ బిల్డింగ్, మార్కెటింగ్, లీడర్‌షిప్‌లో అజయ్ అనుభవం సంస్థ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఆయన నాయకత్వంలో యూనిబిక్ కొత్త ఉత్పత్తులు, కొత్త మార్కెట్లలో విస్తరిస్తుందని విశ్వాసం ఉంది" అన్నారు. సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన అజయ్ బతీజా మాట్లాడుతూ "యూనిబిక్ అభివృద్ధి కొత్త దశకు నాయకత్వం వహించడం గర్వంగా ఉంది. వేగంగా మారుతున్న ఎఫ్ఎంసీజీ రంగంలో ఇన్నోవేషన్, నాణ్యత, రుచుల విలువలను కొనసాగిస్తూ, యూనిబిక్‌ను ప్రతి ఇంటి పేరు చేసే దిశగా కృషి చేస్తాము" అన్నారు.బెంగళూరులో ప్రధాన కేంద్రంగా ఉన్న యూనిబిక్ వైర్–కట్ కుకీస్ పరిచయం చేసిన తొలి సంస్థ. ప్రస్తుతం 40కిపైగా రుచులలో ఉత్పత్తులు అందిస్తూ, 25 దేశాలకు ఎగుమతి చేస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఆధునిక ఉత్పత్తి కేంద్రం భారత్‌లోనే అతి పెద్ద వైర్–కట్ కుకీ ప్లాంట్‌గా గుర్తింపు పొందింది.

## సంతాపూర్‌లో డీసీఎం బోల్తా



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కేశంపేట మండలం సంతాపూర్‌లో బుధవారం సాయంత్రం డీసీఎం బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. కోళ్ల ధానతో వెళ్తున్న డీసీఎం అదుపుతప్పి బోల్తా పడడంతో ఎవరికి ప్రమాదం జరగలేదు. క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. మాజీ సర్పంచ్ బిజ్జారం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రమాదానికి గురైన విద్యార్థిని ప్రసన్నను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) : మండల పరిదిలో మాధాయిపల్లి గ్రామానికి చెందిన మదిగట్ల గోవర్ధన్ కుమార్తె మదిగట్ల ప్రసన్న వెల్‌జాల్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. మాధాయిపల్లి గ్రామానికి చెందిన విధ్యార్థులు ఇటీవల పాఠశాల ముగిసిన తర్వాత బులేరో వాహనంలో మాధాయిపల్లికి తిరిగి వస్తుండగా మాధాయిపల్లి గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న శ్రీ సాయి విద్యాలయం ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్ బులేరో వాహనాన్ని సైడు నుండి రాసుకుంటు వెళ్ళడంతో బులేరో వాహనంలో ప్రయానిస్తున్న విధ్యార్థిని ప్రసన్న కుడిచెయ్యి విరిగింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్న విషయం తెలుసుకున్న బిఆర్ఆఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న ప్రసన్నను పరామర్శించి 3వేల రూపాయులు ఆర్థిక సాయంగా అందజేశారు.

## సొంటె శ్రీనివాస్‌కు స్ఫూర్తి పురస్కార అవార్డు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన సామాజిక కారకర్త సొంటె శ్రీనివాస్‌కు స్ఫూర్తి పురస్కార అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు హైదరాబాద్ మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ నెల్లూరి వారు భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా ఈ అవార్డును హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూధనాచారి, కపిలవాయి దిలిప్‌కుమార్‌లు శ్రీనివాస్ అవార్డును అందజేసి ఆయన చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

– వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ఎం హెడ్ కె.సురేఖ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15)ః విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ఎం హెడ్ కె.సురేఖ అన్నారు. వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీసీటీ సహకారంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల, ఊరెళ్ల, కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి ఆరోగ్య వంతులుగా ఉండాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకగ్రత పెంచు కోవచ్చున్నారు. విద్యార్థులు టివీ, సెల్‌ఫోన్, చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదవాలని సూచించారు. చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన్నపురెడ్డి, ఇలియాస్, జితేందర్, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీటీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పంచాయితీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): పంచాయితీ కార్మికులకు రావాల్సిన 3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కార్మిక యూనియన్ నాయకులు బుధవారం రాష్ట్ర పంచాయితీరాజ్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయితీ కార్మికులకు బేసిక్ వేతనం 19,500 చెల్లించాలని, జీతాలు ట్రెజరరీ ద్వారా అందజేయాలని కోరారు. జీఓ 51 రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని, విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు నష్ట పరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, నాయకులు రాంచంద్రయ్య, పద్మమ్మ, పారేష, జంగయ్య, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## కేశంపేటలో పోషణ మాసోత్సవాలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కేశంపేట మండలంలోని కేశంపేట, కొత్తపేట సెక్టార్లలో బుధవారం అంగన్‌వాడీ అధికారులు పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిడ్డతల్లులు, గర్బిణీ స్త్రీలు, కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. బిడ్డతల్లులు, గర్బిణీ స్త్రీలు, కిశోర బాలికల్లో రక్తహీనత లోపించకుండా సరైన పోషకాహారం తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఈఓ చంద్రశేఖర్, ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు శమంతకమణి, దివ్యాసింగ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, బిడ్డతల్లులు, గర్బిణీ స్త్రీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 15): కేశంపేట మండలం సంతాపూర్–చౌలపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు బుధవారం బీఆర్ఎస్ నాయకుడు సాజిద్ సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్డుతో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సాజిద్ సహృదయంతో ముందుకు వచ్చి రోడ్డు మరమ్మత్తు పనుల కోసం తాసీల్దార్ రాజేందర్‌రెడ్డికి గ్రామస్తుల సమక్షంతో వినతిపత్రం అందజేసి రోడ్డుపై మట్టిని పోయించి మరమ్మత్తులు చేపట్టారు. స్వంత నిధులతో మరమ్మత్తులు చేపట్టిన సాజిద్ గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అశోక్, బాల్‌రాజ్, లక్ష్మీనారాయణ, లింగం, నవీన్, అర్జున్, అంజయ్య, పర్వతాలు, దర్శన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతోనే అజ్ఞాతంలోకి రమేష్ నాయక్...



**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి**

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(అక్టోబర్ 16):** ఆర్థిక ఇబ్బందులతోనే గత నెల రోజులుగా మండల పరిధిలోని బోడమర్రి తాండకు చెందిన రమేష్ నాయక్ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు. గత నెల రోజుల క్రితం మద్దూరు మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో ఆర్థిక లావాదేవీలు పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగ పేర్కొన్నారు. రమేష్ నాయక్ గత నెల రోజుల క్రితం 17 పేజీల సూసైడ్ నోట్ రాసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించి అధికార పార్టీ నాయకులు అండతో కొంతమంది రమేష్ నాయక్ ను కిడ్నాప్ చేశారని బిజెపి పార్టీ నాయకులు ఆరోపించారు. మద్దూరు మండలంలో బిజెపి ఆధ్వర్యంలో బాధితుడికి న్యాయం జరిపించాలంటూ ఆందోళనలను నిర్వహించారు. కనబడకుండా పోయిన రమేష్ నాయక్ ఆచూకీ తెలియజేయాలంటూ పోలీసులను డిమాండ్ చేశారు.రమేష్ నాయక్ కనపడకుండా పోవడానికి కారణం అధికార పార్టీ నాయకుల అండతో కొందరు అతని కిడ్నాప్ చేశారని బిజెపి నాయకులు ఆరోపణలు చేశారు. బిజెపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆ పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రమేష్ ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు.ఎన్ని నాటకీయ పరిణామాలు చోటుచేసుకుం డగా బుధవారం రోజు రమేష్ నాయక్ తన స్వగ్రామమైన బోడమర్రి తాండకు చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తండాకు చేరుకుని రమేష్ నాయక్‌ను పరామర్శించరు.రమేష్ నాయక్ కనిపించకపోవడానికి కారణాలు తెలుసుకున్నరు. రమేష్ అజ్ఞాతంలోకి వెళ్లడానికి కారణం ఆర్థిక ఇబ్బందులేనని వారికి రమేష్ తెలియజేసినట్లు వారు తెలిపారు. రమేష్ కనపడకుండా పోయినప్పటినుండి కొంతమంది పని కట్టుకొని అధికార పార్టీ నాయకులపై నిందలు ఆరోపణలు చేశారన్నారు. కానీ ఆ నిందలు ఏవి నిజం కాదని తెలిసిందన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే కొందరు తమ నాయకులపై అవాస్తవ ఆరోపణలు చేసినట్లు రమేష్ రాకతో తెల్ల తేటువైందన్నారు.ఇకపైన ఒకరిపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పూర్తిగా తెలుసుకుని ఆరోపణలు చేయాలని వారికి సందర్భంగా హితావు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, జాకీర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్‌యస్ పార్టీలో చేరికలు



**మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆద్వర్యలో పార్టీలో చేరుతున్న నాయకులు**

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):** దోమ మండలపరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ బషీర్, వారి కుమారులతో కలిసిబుధవారం నాడు బి ఆర్ యస్ పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన, స్థానిక ఎమ్మెల్యే పనితనం మీద అసహనం వ్యక్తం చేస్తూ,బి ఆర్ యస్ ప్రభుత్వంతోనే రైతులు, ప్రజలు బాగుపడతారు అని భావిస్తూ, పార్టీలో చేరీన గూడూరు గ్రామ మైనారిటీ సోదరులు.మాజీ ఎమ్మెల్యే తో పాటుగా దోమ మాజీ జెడ్పిటిసి కె. నాగి రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం ,దోమ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజి రెడ్డి , రఘు మోహన్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజా శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శలో అబ్దుల్ కలాం జయంతి



**అబ్దుల్ కలాం జయంతిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**కొడంగల్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 15):**
కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బుధవారం అబ్దుల్‌కలాం జయంతిని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్త, రాష్ట్రపతి అయినా నిత్య విద్యార్థిలా ఉండేవారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.
అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన 100 మంది విద్యార్థులకు ప్రశాంస పత్రాలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు లక్ష్మీ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ వాసుచంద్రకు అదనపు కలెక్టర్‌గా పదోన్నతి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 15):**
వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్రకు జిల్లా అదనపు కలెక్టర్‌కు పదొన్నతి పొందారు. రాష్ట్రంలో పలువురు ఆర్డీఓలను గుర్తిస్తు ప్రభుత్వం అదనపు కలెక్టర్‌కు నియమించారు. అందులో వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర కూడా ఉన్నారు. ఈ ఉత్తర్వులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది.

# రొమ్ము క్యాన్సర్ ఇకపై నిశ్శబ్ద మహమ్మారి కాదు

## ఇది కొత్త డయాబెటిస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:
అక్టోబర్ నెలను ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తిస్తారు. ఈ నెలలో రొమ్ము క్యాన్సర్ ముందుగానే గుర్తించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడం. ఈ మహమ్మారి నుంచి బయటపడ్డ వారిని గౌరవించడం, ఆశ ధైర్యం అనే సందేశాన్ని ఇవ్వడం జరుగుతుంది. అవగాహన కల్పించడం అనేది ఒక సమస్యపై సమాజం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో మార్పు తీసుకురావడా నికి, ఆ సమస్య తరఫున గళమెత్తడం లేదా ప్రోత్సహించడం అనే ముఖ్యం. రొమ్ము క్యాన్సర్ విషయంలో అవగాహన అంటే మహిళల్లో ఎక్కువగా కనిపించే ఈ వ్యాధిని ఎదుర్కొనేందుకు సమాజాన్ని, చట్టాలను తయారు చేసే వారిని చైతన్యపరచి చర్యలు తీసుకునేలా చేయడం. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం అత్యవసరమైనది. ప్రతి సంవత్సరం సుమారు 2 విదాలుగా మహిళల్లో ఈ వ్యాధి గుర్తించబడుతుంది, 1 లక్షకు పైగా మహిళలు దీని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలో 1.38 మిలిమన్ల మంది ఈ రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ప్రతి 24 మందిలో ఒకరికి ఈ క్యాన్సర్ వస్తుంది. మహిళలు ఎక్కువగా ఈ వ్యాధితో మరణిస్తున్నారు. దీనికి గల కారణాలు స్పష్టంగా ఉన్నాయి. అవగాహన లేకపోవడం, దేశవ్యాప్తంగా ఒక బలమైన స్క్రీనింగ్ కార్యక్రమం లేకపోవడం, క్యాన్సర్ చికిత్సకు సమాన అవకాశాలు లేని పరిస్థితి. ప్రత్యేకంగా గ్రామీణ భారతదేశంలో, రొమ్ము క్యాన్సర్ ఇంకా "రహస్య సమస్య"గా మిగిలి ఉంది. అవమానం నిశ్శబ్దం వెనుక దాగబడినది.అవగాహన అనేది చాలా ముఖ్యం. ముందుగా గుర్తించి చికిత్స చేయడం వలన ప్రాణాలనున కాపాడవచ్చు.
లక్షణాలు : రొమ్ము లోపల ఒక గట్టి ముద్ద లేదా గడ్డ ఏర్పడటం రొమ్ము ఆకారం, పరిమాణం లేదా రూపంలో మార్పు రొమ్ము చర్మంపై డింప్లింగ్ లేదా పిట్టింగ్ (నారింజ తొక్క లాగా కనిపించడం) చనుమొన లోపలికి వెళ్లడం లేదా చనుమొన రూపాన్ని మార్చడం చనుమొన నుండి ద్రవం కారడం రొమ్ము లేదా చంకలో నొప్పి తగ్గకపోవడం ముందస్తు గుర్తింపు మరియు నిర్ధారణ: ప్రతి సంవత్సరం ఒకసారి మామోగ్రాఫీ, ప్రతి ఆరు మాసాలకు ఒకసారి బ్రెస్ట్ స్పెషాలిస్ట్ చేత క్లినికల్ పరీక్షలు , నెలకు ఒకసారి రొమ్ము స్వీయ పరీక్ష చేసుకోవం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా స్క్రీనింగ్: రొమ్ము క్యాన్సర్ లక్షణాలు లేనప్పుడు కూడా స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది చాలామందికి ముందే బయటపడుతుంది. మామోగ్రామ్: ఇది రొమ్ముల యొక్క ఎక్స్-రే చిత్రం, దీనితో కణితులను గుర్తించవచ్చు. శస్త్రచికిత్స: ప్రారంభ దశలలో, రొమ్ము కణితిని తొలగించడానికి శస్త్రచికిత్స చేస్తారు. రేడియేషన్ థెరపీ: ఇది క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి అధిక-శక్తి కిరణాలను ఉపయోగిస్తుంది. సిస్టమిక్ థెరపీ: కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, హార్మోన్ థెరపీ, టా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించిన క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి మందులను ఉపయోగిస్తారు. రొమ్ము క్యాన్సర్ మహిళల్లో మాత్రమే కాకుండా, పురుషులకు కూడా వచ్చే అవకాశం ఉంది.అవగాహన పరిశోధన పెరగడం వలన మనుగడ రేట్లు పెరుగుతున్నాయి మరణాల సంఖ్య తగ్గుతోంది.

# కళాకారులకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 :
కార్తిక మాసం సందర్భంగా ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ ఆధ్వర్యంలో కళారాధన్ పేరిట నృత్య, గాత్ర, వాద్య సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ చైర్మన్ ఫణింద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 26న బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం, బీరంగూడ గుట్ట, ఆర్ సి పురం, నవంబర్ 2న శ్రీశివగంగా రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం, మహేశ్వరం, నవంబర్ 5న రామలింగేశ్వర స్వామి దేవాలయం మేడ్చల్, సికింద్రాబాద్, నవంబర్ 16న కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వర్ధమాన కళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు.